శామీర్‌పేట : తూంకుంటలో భోగి మంటలు వేస్తున్న ఎంపీపీల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్, కుటుంబ సభ్యులు.

మల్లాపూర్ జీహెచ్ఎంసీ మైదానంలో కార్పొరేటర్లు దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, స్థానికులతో కలిసి గాలిపటాలను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి


మేడ్చల్ పట్టణంలో ఓఇంట్లో చిన్నారులపై భోగి పండ్లు పోస్తున్న పెద్దలు

సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలి:ఎమ్మెల్యే

సంక్రాంతి ఆటో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్, జనవరి 13: ప్రజలు సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రజలకు సూచించారు. సోమవారం చిలుకానగర్‌లో సంక్రాంతి ఆటో పోస్టర్‌ను కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ తో కలిసి ఆవిష్కరించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏదుల కొండల్‌రెడ్డి,అన్యబాలకృష్ణ,ముస్లిం శ్రీనివాస్,జగన్, మహబూబ్ అలి,నాగరాజు,నిరంజన్‌చారి,ఓంకార్‌సింగ్,శేఖర్,నవీన్‌చారి,శ్యామ్, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

భోగి మంటలు..రంగవల్లులు

- ఇంటింటా ఘనంగా భోగి వేడుకలు
- అలరించిన రంగురంగుల ముగ్గులు
- వీధుల్లో భోగి మంటలు
- ఇంటింటా బంధువులు, ఆకాశంలో గాలిపటాల సందడి
- వీధివీధిన బసవన్నలు

ఉప్పల్: ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో భోగి మంటలు వేసిన ట్రాఫిక్ సీఐ లక్ష్మీమాధవి, సిబ్బంది

మేడ్చల్, జనవరి 13: మేడ్చల్,మల్కాజిగిరి, ఉప్పల్ నియోజకవర్గాల పరిధిలో సోమవారం భోగి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఇండ్ల ఎదుట భోగి మంటలు వేశారు.యువత మిద్దెలు, బంగ్లాలపైకి చేరుకుని గాలిపటాలను ఎగరవేశారు. మహిళలు ఇండ్లు, వాకిళ్లను అందమైన రంగవల్లులతో తీర్చిదిద్దారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలని అనవాయితీగా భోగి పండ్లను పోశారు. పలు ఆలయాల్లో భోగి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో ఆలయాలు సందడిగా మారాయి.

ఘట్‌కేసర్‌లో ఇంటి ఎదుట రంగురంగుల ముగ్గు వేస్తున్న మహిళ

శామీర్‌పేట :అలియాబాద్‌లో యువభగత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి మంటలు

ఉప్పల్: నాచారంలో భోగి వేడుకల్లో యువకులు

జవహర్‌నగర్: ముగ్గుల పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందజేస్తున్న కార్పొరేటర్ నిహారికగౌడ్, సుభీనోభవంతు ట్రస్టుసభ్యులు


చర్లపల్లి: వెంకటేశ్వరనగర్‌లో భోగి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలతో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు

రెడ్డి కులస్తులు సమాజహితం కోసం పని చేయాలి

ఉప్పల్, జనవరి 13: రెడ్డి కులస్తులు ఐక్యంగా ఉంటూ, సమాజహితం కోసం పనిచేయాలని పలువురు వక్తలు అన్నారు. నాచారంలోని హెచ్ఎంటీనగర్‌లో రెడ్డి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పోగుల వెంకటరమణారెడ్డి, అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు రాగిరి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నమిలికొండ భూపాల్‌రెడ్డి, కోశాధికారి కీసర రాఘవేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వీరప్రతాప్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, హన్మంతరెడ్డి, అశోక్‌రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, రాంరెడ్డి, ప్రవీన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వరలక్ష్మిరెడ్డి, జ్యోతిరెడ్డి, వినోదరెడ్డి పాల్గొన్నారు.

రామంతాపూర్ బృందావన్ పార్కులో భోగి మంటలు ఏర్పాటు చేసిన సభ్యులు పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు

ఘట్‌కేసర్‌లో ఓ ఇంటి ఎదుట ముగ్గుకు రంగులు వేస్తున్న యువతి

విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న శ్రీనివాస్ గుప్తా

ఉప్పల్,జనవరి13: విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఉప్పల్‌లో గోవర్ధన్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ మినీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2025 ముగింపు వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జాతీయ క్రీడాకారుడు విష్ణుధర్, రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్‌రావు, సభ్యులు సూరి వెంకట్, కుమార్, నిర్వాహకులు గోవర్ధన్, పాల్గొన్నారు.

దేవేందర్‌రెడ్డికి నివాళి

బడంగ్‌పేట : మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడకు చెందిన మేకల దేవేందర్ రెడ్డి మృతికి మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సోమవారం వారి నివాసానికి పోయి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చారు. వారికి ధైర్యం చెప్పారు.

కుమారి మోక్షాధృతికి స్వర్ణనంది అవార్డు

స్వర్ణనంది అవార్డు అందుకుంటున్న మోక్షాధృతి

ఘట్‌కేసర్, జనవరి 13: నృత్యం పట్ల ఆసక్తి, అభిరుచితో పాటు కళానైపుణ్యానికి మెరుగులుదిద్దుకొని శాస్త్రీయ నృత్యంలో రాణించిన కూచిపూడి నాట్య కళాకారిణి మోక్షాధృతి అభినందనీయురాలని మాజీ న్యాయమూర్తి బుర్గుల మధుసూదన్ అన్నారు. నగరంలోని శ్రీత్యాగరాయ గానసభలో మహతి ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో స్వర్ణనంది అవార్డుల ప్రదానంకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ న్యాయమూర్తి మధుసూదన్, రిటైర్డ్ ఐఏఎస్ఆర్‌వీ చంద్రవదన్, సంఖ్యాశాస్త్రవేత్త దైవజ్ఞశర్మ, ప్రముఖ కూచిపూడి నాట్య గురువు పి.జాన్సీ రామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూచిపూడిలో అత్యంత ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన కుమారి మోక్షాధృతికి స్వర్ణనంది అవార్డును వారు ప్రదానం చేశారు. కుమారి మోక్షాధృతి నృత్య ప్రదర్శనను దైవజ్ఞ శర్మ అభినందించారు. ఈ సందర్భంగా నాట్యగురువు జాన్సీరామ్‌ను శాలువాలు, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి శేషుబాబు, సజని వల్లభనేని, నిర్వాహకులు, నాట్యగురువులు, తల్లిదండ్రుల, నృత్య కళాకారణీలు పాల్గొన్నారు.

శిల్పారామంలో సంక్రాంతి సంబురాలు

నృత్య ప్రదర్శనలిస్తున్న కళాకారులు

కొండాపూర్, జనవరి 13 : మాదాపూర్‌లోని శిల్పారామంలో సంక్రాంతి సంబురాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. భోగిని పురస్కరించుకుని చిన్నారులకు భోగి పళ్ల ఉత్సవాన్ని నిర్వహించారు. సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా తాడేపల్లి సుబ్బలక్ష్మి బృందం సంక్రాంతి పాటలతో అలరించగా, రేణుక ప్రభాకర్ బృందం గోదా కల్యాణం కూచిపూడి నృత్య రూపకంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

మంద జగన్నాథం మృతికి సంతాపం

చంపాపేట, జనవరి 13 : నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం మృతిపై ఎల్బీనగర్ దళిత సంఘం నాయకుడు బేర బాలకిషన్ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. చంపాపేటలోని మంద జగన్నాథం స్వగృహంలో ఆయన భౌతికాయాన్ని సోమవారం ప్రజల సందర్శనార్థం ఉంచారు. బాలకిషన్ ఉదయమే అక్కడికి చేరుకుని దళిత సంఘాల నాయకుడు కట్ట వెంకటేశ్, మరికొందరితో కలిసి మంద జగన్నాథం పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి, జోహార్లు అర్పించారు.

అహమిక పుస్తకం ఆవిష్కరణ

తెలుగు యూనివర్సిటీ, జనవరి 13 : సిరికోన వాట్స్‌లి(వాట్సాప్)లో ధారావాహికంగా వచ్చిన గల్పికలను అహమిక పేరుతో సంపుటిగా ప్రచురించిన పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం షేక్‌పేటలోని అపర్ణ ఒన్ క్లబ్‌హౌస్‌లో సోమవారం ప్రవాసాంధ్రులు పాఠనంది అరవిందరావు నిర్వహణలో జరిగింది. సిరికోన సాహితీ అకాడమీ అధ్యక్షుడు, ద్రవిడ విశ్వవిద్యాలయం పూర్వ కులపతి ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తిరుపతి వేదిక్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. అహమిక పుస్తకంలోని గల్పికలు పాఠకులకు చక్కగా అర్థమయ్యేరీతిలో ఉన్నాయని శ్లాఘించారు. ప్రఖ్యాత రచయిత కొడవగం టి కుటుంబరావు ప్రవేశపెట్టిన గల్పికలు అనే అతి చిన్న కథా స్వరూపం ప్రక్రియను గంగిశెట్టి లక్ష్మీనారాయణ పునరుద్ధరించడం, సిరికోన సభ్యులు భాగస్వామ్యం కావడంతో పాటు అరవిందరావు రాసిన అహమికను పుస్తక రూపంలోకి తీసుకురావడం హర్షించదగిన విషయమని నిర్వాహకురాలు అత్తలూరి విజయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు డాక్టర్ కోడూరి ప్రభాకర్‌రెడ్డి, నల్లాన్ చక్రవర్తి, వాసిలి వసంతకుమార్, కాసాల సర్వమంగళ గౌరి, హైమా భార్గవ్ పాల్గొని పుస్తకాన్ని సమీక్షించారు.

అహమిక పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సాహితీవేత్తలు

'డబుల్' ఇండ్లల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్


డబుల్‌బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులతో సమావేశమైన ఎమ్మెల్యే వివేకానంద్,కార్పొరేటర్ బాలాజీనాయక్

దుండిగల్,జనవరి13 : నిజాంపేట్, బాచుపల్లిలోని డబుల్ బెడ్రూం ఇండ్లల్లో మౌలిక వసతులను కల్పిస్తామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు. సోమవారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయాల లబ్ధిదారులు ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయాల వద్ద నెలకొన్న పలు సమస్యలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయాల వద్ద అధికారులతో సమావేశాలు నిర్వహించి, మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులు ఇండ్లల్లోకి చేరుకునే విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని ఇందులో భాగంగానే ఇప్పటికే బహదూర్‌పల్లి, డీ.పోచంపల్లి,దుండిగల్ డబుల్ బెడ్రూం ఇండ్లలోని లబ్ధిదారులకు అన్ని వసతులతోపాటు బస్సు సౌకర్యాన్ని కల్పించామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులకు మౌలిక వసతుల కల్పనతో పాటు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్ బాలాజీనాయక్, డబుల్ బెడ్రూం లబ్ధిదారులు పాల్గొన్నారు.

కాప్రా సర్కిల్‌ను స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు కృషి

కుషాయిగూడ బస్టాప్‌లో తడి, పొడి చెత్తపై హరిదాసు వేషధారణలో అవగాహన కల్పిస్తున్న శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్

చర్లపల్లి, జనవరి 13 : కాప్రా సర్కిల్‌ను స్వచ్ఛసర్కిల్‌గా తీర్చిదిద్దేందుకు పారిశుధ్య పనులను వేగవంతం చేస్తున్నామని సర్కిల్ శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్ పేర్కొన్నారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ ఆదేశాల మేరకు చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ మార్కెట్, బస్టాప్‌లో సోమవారం పారిశుధ్య నిర్వహణపై స్థానికులు, ప్రయాణికులకు హరిదాసు వేషధారణలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో తడి, పొడి చెత్తపై స్థానికులకు అవగాహన కల్పిస్తున్నామని, సేకరించిన తడి, పొడి చెత్తను ఆర్ఆర్ఆర్‌కు పంపిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏలు శివకృష్ణ, మంజుల, లక్ష్మి, వరలక్ష్మి, కుషాయిగూడ కూరగాయల మార్కెట్ అధ్యక్షుడు శ్రీనివాస్, సుధాకర్,పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

షుగర్ మందులు వేసుకొని వ్యక్తి మృతి

పోచారం,జనవరి13: షుగర్ మందులు వేసుకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పోచారం పోలీస్టేషన్ ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రగడ వెంకట సత్యనారాయణ(71) అనారోగ్యంగా ఉండి ఆహారం తీసుకోకుండా షుగర్ మందులు వేసుకొని ఘట్‌కేసర్ సమీపంలో పడిఉండగా, స్థానికులు గమనించిన వ్యక్తులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సమీపంలోని రాంపల్లిలోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స చేయించి అనంతరం గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడు. అతని కుమారుడు హరిచరణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.